శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసిన మాలేపాటి బ్రదర్స్

కావలి, నవంబర్25 ప్రభాతవార్త అమరావతి సచివాలయంలో సోమవారం టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మాలేపాటి బ్రదర్స్ కలిసి ముచ్చటించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలినియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఇరిగేషన్‌బోర్డ్ డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు, దగదర్తిమండల టిడిపినేత మాలేపాటి బాను, కంచర్ల కృష్ణలు ముఖ్యమంత్రినికలిసి మాట్లాడారు. పలువిషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. "మాలేపాటి బ్రదర్స్ బాధ్యత తనదంటూ" ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీఇవ్వడంతో సంతోషం వ్యక్తంచేశారు. ఒక వినతిపత్రాన్ని మాలేపాటి బ్రదర్స్ సిఎం చేతికి అందచేశారు. ఆయన వారిఎదుటే దానిని చదివి నేనున్నానంటూ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ప్రజా వేదికలో అర్జీలు అందుకున్న అబ్దుల్ అజీజ్

నెల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త– వైద్యం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావేదిక గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో టీడీపీ నేతలు పీతల సుజాత, రెడ్డి సుబ్రహ్మణ్యంలతో కలిసి నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ప్రజల నుండి సోమ వారం అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై నేతలకు కార్యకర్తలు, ప్రజలు వినతులు అందజేశారు. పలు అర్జీలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరికొన్ని అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపారు.

ఎమ్మెల్యే ఇంటూరి మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు
ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్

కందుకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త కందుకూరు పట్టణంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కందుకూరు పట్టణానికి చెందిన ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్లు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏర్పాటు కొరకు రూ.3.80 లక్షల రూపాయలను ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలో సీసీ కెమెరా ఏర్పాటుకు తమ వంతు సహాయం అందించిన ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు ఉన్నారు.

మహిళలకు ప్రత్యేక కౌంటర్ పెట్టడం లో అధికారులు విఫలం

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలు జిల్లా వ్యాప్తంగా తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే అర్జీదారులు ప్రధానంగా మహిళలు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. అర్జీ రాసుకొని వెళ్లి ఆన్లైన్లో చూస్తే జనం ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల, ప్రధానంగా మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మొత్తం ఆరు కౌంటర్లు ఆన్లైన్ పెట్టడంతో మూడు రెవెన్యూ మూడు ఇతర శాఖలు ఉన్నాయి. ప్రధానంగా మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మహిళలు కలెక్టర్ కి వేడుకుంటున్నారు కలెక్టర్ తమ సమస్యను ,పరిష్కరించి మహిళలుకు, ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

విచారించి చట్టపరమైన చర్యలు
గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులపై ఎస్పీ కృష్ణ కాంత్

నెల్లూరు క్రైమ్, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పి జి కృష్ణ కాంత్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 77 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, డిటిసి డిఎస్పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్పి సిఐలు దాసరి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్లో వ్యక్తి ఆత్మహత్యయత్నం

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కావలి, బుడంగుంట పంచాయతీకి సంబంధించి వెంగయ్య శెట్టి బాలయ్య ,అనే వ్యక్తి నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలో పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కావలి బుడంగుంటలో కొందరు నేతలు అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపణ ఛేసారు. మారు మూడి కృష్ణమూర్తి, హరిబాబు, వీఆర్ఏలు భాస్కర్, వెంకయ్యలు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2007లో తనకి ఇళ్ల స్థలం పట్టా ఇవ్వగా, ఇళ్ల నిర్మించుకుంటే తమదంటున్నారంటూ అయిదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం చేయడం లేదని, ఎక్కడైనా తమన్యాయం జరుగుతుందని కలెక్టర్ కార్యాలయంలో పెట్రోల్ పోసుకొని ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడే ఉన్న ఒకటో పట్టణం పోలీసులు జోక్యం చేసుకొని అతనిని హుటాహుటిగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

కార్తీదీపశోభతో అలరాడిన శివాలయాలు

సంగం నవంబర్ 25 ప్రభాతవార్త సంగం శివాలయంలో కార్తీమాసం చివరి సోమవారం సందర్భంగా మహిళలతో కిటకిటలాడుతు కనిపించింది. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కార్తీకదీపాలు పెట్టి కామాక్షిదేవిని, సంగమేశ్వరుడ్ని దర్శించుకున్నారు. అలాగే దువ్వూరులోని కోటేశ్వర స్వామి వారి సన్నిధిలో,వంగల్లులోని భీమేశ్వ రస్వామి ఆలయంలో, అన్నారెడ్డిపాళెం గ్రామంలోజ్ఞానప్రసూనాంబ తారకేశ్వరస్వామి సన్నిలు కార్తీ కశోభతో కళకళలాడుతు కనిపించాయి.

అర్జీలు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూముల సర్వే, రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువ శాతంలో వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సమగ్ర జనగణతో పాటు కుల గణన కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కేశన శంకర్రావు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ముత్తుకూరు మండలం నేలటూరు ఏపీ జెన్ కో యాష్ పాండ్ బాధితులు నష్ట పరిహారం అందించాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బాధితులకు నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వింజమూరు మండలంలో భూ ఆక్రమణలు యదేచ్ఛగా జరుగుతున్నాయని, 200 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూములను ఒకే కుటుంబం రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకొని తమ స్వాధీనంలో ఉంచుకుందని, అధికారులు ఎవరూ కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకొచ్చినట్లు అర్జీదారుడు గురిజాల భాస్కర్ తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 280 అర్జీలను ప్రజలు అందజేశారు. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ అల్పపీడనం ప్రభావం నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు తమ సిబ్బందితో సహాయ చర్యలో పాల్గొనటానికి ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్ 08612331261 కు ప్రజలు సహాయం కొరకు ఫోన్ చేయవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యుత్ ఒప్పందం అతనితో కాదు...? : మాజీ మంత్రి కాకాని

నెల్లూరు రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త విద్యుత్ కొనుగోలకు ప్రభుత్వం సెకీతో ఒప్పందం మధ్యలో అదానీ ఎందుకు వచ్చాడు? తక్కువ ధరతో సెకీతో ప్రభుత్వ ఒప్పందం చరిత్రాత్మకం దాని వల్ల ఏటా దాదాపు రూ.4 వేల కోట్లు ఆదా అలా 25 ఏళ్లలో దాదాపు లక్ష కోట్లు ప్రభుత్వానికి ఆదా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. నెల్లూరులో వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యుత్ ఒప్పందాలపై ఈనాడు వితండ వాదన చంద్రబాబు పంపిన వార్తలనే ఆ పత్రిలో అచ్చేస్తున్నారు. ఏనాడో తన క్రెడిబులిటీని కోల్పోయింది. అన్నారు. సెకీతో చంద్రబాబు 2016లో కొనుగోలు ఒప్పందం యూనిట్ పవర్ రూ.4.50 చొప్పున కొనుగోలు అదే జగన్ రూ.2.49కే కొనేలా ఒప్పందం రాష్ట్రానికి మేలు చేసిందెవరో ఆ వార్తాపత్రికకు తెలియదా అని సూటిగా ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్ ప్రాపకం కోసమే బాలినేని అబద్ధాలు తనను మంత్రిని చేశారన్న కనీస విశ్వాసం లేదు దారుణంగా దిగజారి బాలినేని మాట్లాడుతున్నారన్నారు. గత కొద్ది రోజులుగా వైఎస్ జగన్ లక్ష్యంగా అదానీపై యూఎస్‌లో చేసిన ఆరోపణలను పట్టుకుని బురద జల్లాలని చూస్తున్నారు. జగన్ పార్టీ ఏర్పాటు చేసినప్పటి నుంచే కాంగ్రెస్‌తో కుమ్మక్కైన చంద్రబాబు, ఆయనను అక్రమ కేసులతో, జైలుకు పంపిన విషయం అందరికీ తెలుసు. లక్ష కోట్లు అవినీతి అని దుష్ప్రచారం చేసిన చంద్రబాబు అండ్ కో ఒక్కో సున్నా తగ్గించుకుంటూ పోయి, చివరకు అసలు అవినీతి జరిగిందని కూడా తేల్చలేకపోయారు. ఇప్పుడు కూడా అదానీ కంపెనీ వ్యవహారంలో జగన్ పేరు లేదు. అయినా ఒక రిపోర్టు ఆధారంగా బురద జల్లడం కోసం అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు. యూఎస్‌కు సంబంధించిన హిండెన్‌బర్గ్‌కు, అదానీకి మధ్య జరిగిన విషయాన్ని తెచ్చి ఏం సంబంధం లేకుండా మా నాయకులకు ముడిపెట్టి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఆ నిరాధార ఆరోపణలతో తప్పుడు కథనాలు రాస్తున్నారని తెలిపారు. సెకీతో ప్రభుత్వ ఒప్పందం వైయస్సార్‌సీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ ఇండియా (సెకీ)తో మాత్రమే ఒప్పందం చేసుకుంది. నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేలా సెకీ నుంచి పవర్ కొనాలని నిర్ణయించారు. ఆ మేరకు 6400 మెగావాట్లకు సంబంధించి సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దాన్ని కూడా చంద్రబాబు కోర్టుకెళ్లి అడ్డుకున్నారు. అలా న్యాయ పరమైన చిక్కులు ఏర్పడుతున్న కారణంగా టెండర్ల సమస్య ఉన్న నేపథ్యంలో, ఆ బాధ్యత తామే తీసుకుంటామన్న సెకీ, 2024 సెప్టెంబరులో 3వేల మెగావాట్లు, 2025లో 3వేల మెగావాట్లు, 2026లో మరో 3వేల మెగావాట్లు.. మొత్తం 9వేల మెగావాట్లు ఇస్తామని హామీ ఇస్తూ ఏపీ ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. తక్కువ ధరకు కొంటే తప్పు చేసినట్లా ఒకవేళ వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఆరోజు సెకీతో ఒప్పందం చేసుకోకపోయి ఉంటే, కచ్చితంగా మరో విధంగా విమర్శ చేసేవాళ్లు. రూ.2.49కే యూనిట్ విద్యుత్ ఇస్తామన్నా, ప్రభుత్వం లాలూచీ పడి తీసుకోలేదని రాసే వారు. నరం లేని నాలుకను ఎటైనా తిప్పి మాట్లాడతారు. దాన్ని ఇష్టారీతిన ప్రచారం చేసే మీడియా వారికి ఎలాగూ ఉంది. 2014-19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విద్యుత్ కొనుగోలులో యూనిట్ విద్యుత్‌కు సగటున రూ.5.10 చెల్లించారు. అదే మా ప్రభుత్వ హయాంలో రూ.2.49కే కొనుగోలు చేస్తే, మంచి చేసినట్లా లేక తప్పు చేసినట్లా అని ప్రశ్నించారు.

చంద్రబాబు హయాంలో అడ్డగోలు ఒప్పందాలు : సోలార్ పవర్‌కు సంబంధించి 2014 వరకు 11 పీపీఏలు ఉండగా, చంద్రబాబు అయిదేళ్లలో 2400 మెగావాట్లకు సంబంధించి 35 పీపీఏలు చేసుకున్నారు. వాటి విలువ రూ.22,868 కోట్లు. అంతేతప్ప, అదానీ కంపెనీతో కాదు. అలాంటప్పుడు అదానీ కంపెనీలకు, జగన్‌కి ఏం సంబంధం?. అదానీ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి లావాదేవీలు జరపలేదు. సెప్టెంబర్ 15, 2021న కేంద్ర ప్రభుత్వం సంస్థ సెకీ ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసింది. రూ.2.49కి సోలార్ పవర్ ఇస్తామని ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై క్యాబినెట్‌లో సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్న తర్వాత, అన్ని అంశాల అధ్యయనం కోసం ఎనర్జీ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. నెల రోజుల తర్వాత ఆ కమిటీ నివేదికపై మరోసారి చర్చించిన క్యాబినెట్, రైతులకు 9 గంటల పాటు - 2014లో యూనిట్ సోలార్ విద్యుత్‌ను దాదాపు రూ.7కు కొనుగోలు చేశారు. 2016లో 1500 మెగావాట్లకు రూ.3.74 నుంచి రూ.4.84 వరకు అగ్రిమెంట్లు జరిగాయి.

సెకీ తక్కువకు ఇస్తామని చెప్పినా వినకుండా అంత భారీ రేట్లకు కొనుగోలు చేశారు. దాని వల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలు (డిస్కమ్‌లు) నాశనం అవుతున్నా, కేంద్రం చెప్పినా పట్టించుకోలేదు.

ఇక 2016లో యూనిట్ విద్యుత్ రూ.4.50 చొప్పున 500 మెగావాట్ల కొనుగోలు చేసేలా, సెకీతో ఒప్పందం చేసుకున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఎక్కడైనా ఉందా? మా ప్రభుత్వంలో కన్నా రూ.2 చొప్పున ఎక్కువ చెల్లించి కొనడం ఏమిటో?. - 2019-20 నాటికి విద్యుత్ కొనుగోలుకు సంబంధించి రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన టారిఫ్‌ల ధర రూ.4.63 నుంచి రూ.5.90 వరకు నిర్ధారించింది. - చంద్రబాబు బ్రహ్మాండంగా చేయడం అంటే అధిక ధరలకు కొనుగోలు చేయడమా అని ప్రశ్నించారు.

విద్యుత్ రంగంలో చంద్రబాబు నిర్వాకం: 2014-19 మధ్య విద్యుత్ రంగంలో చంద్రబాబు నిర్వాకం చూస్తే.. ఉచిత విద్యుత్‌కు సంబంధించి దాదాపు రూ.8845 కోట్ల బకాయిలు పెట్టాడు.

విద్యుత్ ఉత్పత్తిదారులకు సంబంధించి దాదాపు రూ.21,541 కోట్లు బకాయిలు పెట్టాడు.

చంద్రబాబు రాకమునుపు రూ.29,552 కోట్లు ఉన్న విద్యుత్ రంగం బకాయిలు ఆయన దిగిపోయే నాటికి రూ.86,215 కోట్లకు చేరాయి.

ఇదేనా సమర్థవంతమైన పాలన. ఆయన హయాంలో విద్యుత్ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పడానికి ఈ లెక్కలే ఉదాహరణ. - సెకీతో ఒప్పందానికి ముందు యూనిట్ కరెంట్‌కి సంబంధించి రూ.2.49 నుంచి రూ.2.58 వరకు 58 బిడ్లు దాఖలయ్యాయి. అయితే అంత తక్కువ రేటుకు ఏపీ ప్రభుత్వానికి రావడం ఇష్టం లేని చంద్రబాబు, వాటన్నింటినీ కోర్టులను ఆశ్రయించి అడ్డుకున్నారు. - చివరకు సెకీతో యూనిట్ పవర్ రూ.4.50కి కొనుగోలు చేసేలా ఒప్పందం చేసుకున్నారు.అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు అబద్ధాలు:రాష్ట్ర చరిత్రలో అతి తక్కువ వ్యయానికి యూనిట్ విద్యుత్ రూ.2.49కి కొనుగోలు ఒక గొప్ప విషయం. అది కూడా ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు మినహాయించి 25 ఏళ్లకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఇది జగన్ ప్రభుత్వ గొప్పతనం. అయితే ఎక్కడ ఆయనకు మంచి పేరొస్తుందనే సాకుతో, ఆ ఒప్పందం మీద అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఇవన్నీ పబ్లిక్ డాక్యుమెంట్లు. ఎవరైనా దాచేస్తే దాగేవి కావు.

- ఆ చరిత్రాత్మక ఒప్పందం వల్ల 25 ఏళ్ల పాటు ఏటా రూ.4వేల కోట్ల చొప్పున 25 ఏళ్లలో లక్ష కోట్లు ఆదా అవుతుంది. ఆ అంశాలన్నింటినీ మరుగున పెడుతున్న ఈనాడు, గుజరాత్‌లో యూనిట్ విద్యుత్ రూ.1.99కే కొంటున్నారని రాస్తోంది. మరి ఇంటర్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు ఈనాడు భరిస్తుందేమో చెప్పాలి. ఆ సమయంలో కొనేవారు లేక గుజరాత్‌లో సోలార్ ప్యానెళ్ల ధరలు తగ్గిపోయాయి. దాన్ని ఈనాడు సాకుగా చూపించి 50 పైసలు అదనంగా కొన్నారని మరో తప్పుడు ప్రచారం చేస్తోంది.

- పవన్ ప్రాపకం కోసమే బాలినేని అబద్ధాలు: సెకీతో ఒప్పందంపై బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారని దాన్ని పెద్ద భూతంలా ప్రచారం చేస్తున్నారు. వైఎస్ జగన్ దయతో ఎమ్మెల్యే అయ్యారు. మంత్రి అయ్యారు. మా జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా పనిచేశారు. ఆయనతో మాకు చాలా చనువుంది. ఇంత దారుణంగా మాట్లాడతారని ఊహించలేదు. పవన్ కళ్యాన్ దగ్గర మెహర్బానీ కోసం ఈ ఆరోపణలు చేసి ఉంటాడనిపిస్తుంది. వైఎస్ జగన్ గురించి, ఆయన ప్రభుత్వం గురించి మాట్లాడటానికి ఆయనకి ఎలా మనసొప్పిందో ఆయన ఆలోచించుకోవాలి తెలిపారు.

అర్హులైనవారంతా నివాసస్థలం, కాలనీకోసం దరఖాస్తు చేసుకోవాలి
కావలి నియోజకవర్గానికి ఒక సేవకుడిగా కాపుకాస్తూ అభివృద్ధిచేస్తా
కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

కావలి, నవంబర్25 ప్రభాతవార్త అర్హులైనవారందరికి నివాసస్థలం, కాలనీకోసం దరఖాస్తు చేసుకుంటే ఇళ్లనిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి మున్సిపల్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు, సిబ్బందితో సోమవారం సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దగుమాటిని మున్సిపల్ అధికారులు, సిబ్బంది దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సమీక్షాసమావేశం అనంతరం మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో మీడియాసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి నియోజకవర్గానికి ఒక సేవకుడుగా పనిచేస్తూ అభివృద్ధిచేస్తానన్నారు. కావలి నియోజకవర్గంలో నివాసముంటూ, ఓటుహక్కు కలిగి అర్హత ఉన్న ప్రతిఒక్కరూ నివాసంకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపిపాలనలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులన్నిత్వరలోనే ప్రారంభించి పూర్తిచేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు నిరంతరం కృషిచేస్తానన్నారు.

నలభైవార్డుల్లో అభివృద్ధిచేస్తామన్నారు... మౌలికసదుపాయాల కల్పనలోభాగంగా కావలిమున్సి పాలిటి పరిధిలోని నలభైవార్డుల్లో అభివృద్ధిచేసిచూపిస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. పేదవాడు పేదవాడుగానే ఉంటున్నాడని, ధనవంతుడు ఇంకా ధనవంతుడవుతున్నాడని అందుచేత వెనుకబడిన పేదవారందరిని అక్కునచేర్చుకుని వారి అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కూడా ఇదే దిశగా ఆలోచిస్తున్నారన్నారు. తెలుగుదేశంపాలనలో నూతన ఇళ్లు, ప్రభుత్వ కాలనీలు మంజూరు చేస్తున్నానన్నారు. అయితే, వైసిపిపాలనలోని యిసుక గూళ్లు కాకుండా రెండుసెంట్లు స్థలమిచ్చి బాగా ఇల్లు నిర్మించుకునేలా పాటుపడతామన్నారు. ఇది పేదల ప్రభుత్వమన్నారు. గత వైసిపిపాలకుల నిర్లక్ష్యం, అసమర్థతవల్ల కావలి మున్సి పాలిటిపరిధిలో త్రాగునీటిసమస్య నెలకొనిఉంది అన్నారు. అందరికి త్రాగునీరు అందించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఆనాటి కేంద్రగ్రామీణ శాఖామాత్యులు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కృషితో కావలి మున్సిపాలిటికి అమృతపథకం లభించిందన్నారు. ఈ పథకంకింద 7511 మందికి వాటర్ కనెక్షన్ ఇవ్వాల్సిఉందన్నారు. మున్సిపాలిటి ఆదాయాన్ని పెంపొందించి పట్టణ అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి రాష్ట్రకార్యదర్శి మాజీ ఎఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు. లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, ఏరియా వైద్యశాల డైరక్టర్ చవల రామకృష్ణ, ఎఎంసి మాజీ డైరక్టర్ తిరివీధి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులోనే ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయండి : ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌కు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి సహకరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఈసందర్భంగా ఆయనకు ఈఎస్ఐ హాస్పిటల్ మార్పుపై విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఐ హాస్పిటల్ కోసం నెల్లూరు హెడ్‌క్వార్టర్ పరిధిలో 2.18 ఎకరాల స్థలం అందుబాటులో ఉందన్నారు. నెల్లూరుకు కేటాయించిన 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ వారు స్థలాభావం అన్న కారణంతో తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం కనుపూరు బిట్1 గ్రామంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నా రని, నెల్లూరులో భూమి అందుబాటులో ఉన్న కారణంగా ఆసుపత్రిని ఇక్క డే ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా తక్కువ స్థలంలోనే ఇఎస్ఐ హాస్పిటల్స్ కట్టిన విషయాలను ఎంపీ డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకువెళ్లారు. తిరునల్వేలిలో 2.20 ఎకరాల్లో, యానాంలో 1 ఎకరం విస్తీర్ణంలోనే నిర్మించారన్నారు. తిరుపతి పరిధిలోని శ్రీసిటీలో ఇఎస్ఐ ఆసుపత్రి ఇప్పటికే మంజూరైందని, కృష్ణపట్నం పోర్టులో మరో ఇఎస్ఐ ఆసుపత్రిని ప్రతిపాదించారన్నారు. కాబట్టి, నెల్లూరు పార్లమెంటరీ నియోజకవ

విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి శ్రద్ధగా చదువుకుని అన్నిరంగాల్లో రాణించాలి

కావలిరూరల్, నవంబర్25 ప్రభాతవార్త : విద్యతో వస్తుంది వివేకం, వివేకం తెస్తుంది సౌభాగ్యం అనే విధంగా విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి శ్రద్ధగా చదువుకుని అన్నిరంగాలలో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని దంతవైద్యనిపుణులు డాక్టర్ వినయ్‌వినోద్‌బాబు తెలియచేశారు. కావలి పియస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు సూచనలతో విశ్రాంత వసతిగృహసంక్షేమాధికారి, వివిధ స్వచ్ఛందసంస్థల గౌరవఅధ్యక్షులు యస్‌కె.ఖాదర్‌బాష ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి ఆహ్వానమేరకు సోమవారం ముసునూరులోని కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయంనందు దంత వైద్యనిపుణులు డాక్టర్ వినయ్‌వినోద్‌బాబు పర్యవేక్షణలో ఆయన విద్యార్థినులకు దంతవైద్యపరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి అవగాహన కల్పించి తగినసూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్‌వినోద్‌బాబు మాట్లాడారు. చదువువిషయంలో విద్యార్థినులు శ్రద్ధ వహించి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఎక్కడ విద్య విరాజిల్లుతుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుందని తెలియచేశారు. ప్రిన్సిపల్ సంధ్యారాణి మాట్లాడారు. మాకోరిక మేరకు డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు డాక్టర్ వినయ్‌వినోద్‌బాబు, షేక్.ఖాదర్‌బాషలను పంపి విద్యార్థినులకు దంతవైద్యపరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యానిలయం అధ్యాపకులు, సిబ్బంది మరియు వెంకటసాయి పాల్గొన్నారు.

బోల్తా పడిన కంకర లోడ్ టిప్పర్

ఇందుకూరుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు నుండి కుడితిపాలెం వరకు పొన్నూరు లింకు రోడ్డు పనులు జరుగుతుండగా కంకర్ లోడ్‌తో వస్తున్న టిప్పర్ బురదలో ఇరుక్కుని బోల్తా పడింది. ప్రమాదవశాత్తు డ్రైవర్‌కు ఎటువంటి ప్రమాదం జరగలేదు. స్వల్పగాయాలతో బయటపడ్డాడు. హుటాహుటీన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని టిప్పర్ ఓనర్‌కు సమాచారం అందించారు.

ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీలు



నెల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం : నగరంలోని రాజాగారివీధి, మల్లిఖార్జునపురం పట్టణ ఆరోగ్య కేంద్రాలను జిల్లా ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆరోగ్య కేంద్రాల్లోని రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ లెప్రసీ, టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇటీవల కాలంలో చాపకింద నీరులా టీబీ కేసులు క్రమేపి ఎక్కువవుతున్నాయన్నారు. వీటిని నివారించేందుకు పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో తమతమ ఏరియాల్లో సర్వే చేయాలన్నారు. రెండు వారాలుగా దగ్గు, బరువు తగ్గడం, జ్వరం లాంటి లక్షణాలుంటే అలాంటి వారికి క్ష నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. ఒక వేళ క్షయ ఉంటే ఆరోగ్య సిబ్బంది ఉచితంగా మందులు ఇచ్చి వాటిని రోగులు మింగే వరకు అక్కడే ఉండాలన్నారు. రోగులకు పౌష్టికాహారానికి కూడా ప్రతి నెల ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

కృత్యంతర బోధనపై దృష్టి పెట్టాలి

కోవూరు, నవంబం25 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి కృత్యంతర బోధనపై ఉపాధ్యాయులు దృష్టి సారించి వారికి అర్థమయ్యే రీతిలో బోధన సాగాలని మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచలక్ష్మమ్మ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని కావుపీధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజన పథకం ఏజెన్సీలు ప్రభుత్వం ఇచ్చిన మెనూను తప్పక అమలు చేసేలా చూడాలన్నారు. విద్యార్థులకు భోజనం అమలు చేసే సమయంలో పరిపరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి

కోవూరు, నవంబం25 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు వ్యవసాయ శాఖ సూచనలు తప్పక పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు ఈ నెల 26,27,28 తేదీల్లో వరినాట్లు వేయడం వాయిదా వేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిస్తే నాట్లు ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అకాల వర్షం కారణగా నాటిన పొలం నుంచి నీటిని బయటకు తీసే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పొలాల్లో పనిచేసే సమయంలో రైతులు కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

వైభవంగా కార్తీక సోమవారం పూజలు

– ఆలయానికి పోటెత్తిన భక్తులు

కోవూరు, నవంబం25 ప్రభాతవార్త : కార్తీక మాసంలో వచ్చే చివరి కార్తీక సోమవారం సందర్భంగా స్థానిక గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ప్రాత: కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామ య్య ఆధ్వర్యంలో అభిషేక పూజ లను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, సుబ్బారావు స్వామి, శ్రీనివాసరావు స్వామి, తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల ఎంపిక

బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సిఆర్‌సి నెల్లూరు వారి ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణికి జరిగిన క్యాంప్‌లో మండల పరిషత్ అధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మరియు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో మండలంలోని దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణి చేయుటకు అర్హులను ఎంపిక చేయుటకు ఈ క్యాంప్ నిర్వహించడం జరిగిందని అన్నారు. దివ్యాంగులతోపాటు వయోవృద్ధులు కూడా వీల్ చైర్స్, మూడు చక్రాల బండ్లు వంటివి పంపిణి చేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ ఉపకరణాలు ఉపయోగించుకోవడం వలన దివ్యాంగులకు దైనందిన జీవితంలో రోజువారీ కార్యక్రమాలు నిర్వహణకు సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. సిఆర్‌సి నెల్లూరు అధికారులు రాకేష్, రఘు మాట్లాడుతు దివ్యాంగుల పునరావస కేంద్రం వెంకటాచలం వద్ద ఉందని ఇక్కడ అన్ని రకాల అంగవైకల్యం కలిగిన వారికి ఉపశమనం కలిగించేందుకు ఉపకరణాలు ఉచితంగా అందించడం జరుగుతుందని ముఖ్యంగా కాళ్ళు చేతులు లేని వారికి కృత్రిమ అవయవాలు అందించడం, చెముడు ,మానసిక అంగవైకల్యం కలిగిన వారికి స్పీచ్‌దెరఫి,వృద్దులు,మానసిక వికలాంగులు, శారీరక అంగవైకల్యం కలిగిన వారికి వీల్ చైర్స్ ,మూడు చక్రాల బ్యాటరీ బండ్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఎంపిఒ శ్రీహరి మాట్లాడుతు మొత్తం 80 మంది క్యాంప్‌లో పాల్గొన్నారని అందులో 18 మందికి వీల్ చైర్స్‌కి, 5 మంది వాకర్స్‌కి, 20 మందికి బ్యాటరీ మూడు చక్రాల బండ్లు, 30 మందికి వినికిడి యంత్రాలు 4 గురుకి టీచింగ్ లెర్నింగ్ మెటిరియల్,10 మందికి మూడు చక్రాల బండ్లు కు ఎంపిక అయినారని త్వరలో ఈ ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

ఎంపీడీవోను కలిసిన టిడిపి నాయకులు

విడవలూరు, నవంబర్ 25, ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ అధికారిని నగేష్ కుమారి ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వరిణి పంచాయితీ వీరారెడ్డి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తుళ్లూరు మాధవ్, రఘు, తిరుపతిలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కొద్దిసేపు పంచాయతీ అభివృద్ధి అంశాలపై చర్చించి తెలుసుకున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన చాకిచర్ల విద్యార్థి

ఉలవపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : గత నెలలో షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా తరపున చిత్తూరులో జరిగిన సబ్ జూనియర్ బాయ్స్ షూటింగ్ బాల్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిచెర్ల విద్యార్థి ఊటుకూరి వెంకట శ్రీరామ్ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.జనార్ధన్‌రావు తెలియజేశారు. సదరు విద్యార్థి 27వ తేదీ నుంచి బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్లో పాల్గొంటారు. సదరు విద్యార్థినీ పాఠశాల పీడీ పి.శ్రీనివాసులు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ ఆర్.సుధాకర్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

డిమాండ్ ఉన్న వ్యాపారాలపై దృష్టి పెట్టాలి

కోవూరు, నవంబం25 ప్రభాతవార్త : ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులు ఆహార సంరక్షణ, ఫుడ్ ప్రాసెసింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి తెలిపారు. కోవూరులోని బెంగుళూరు బేకరి నందు ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఒకేషనల్ కోర్సు చేస్తున్న విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బేకరిలో తయారు చేసే పదార్థాలు , బిస్కెట్లు, బన్నులు, వంటి వంటల తయారీపై ఈ సందర్భంగా ఒకేషనల్ ట్రైనర్ నరేష్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టారు. అంతకుముందు పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుంచి బేకరి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె రిసెప్షన్ వేడుకలో ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త : లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె అంజలి, అనీష్ ల రిసెప్షన్ వేడుకకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు హాజరయ్యారు. లోక్‌సభ స్పీకర్ హోమ్ బిర్లా గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు సోమవారం సాయంత్రం ఢిల్లీలోని చాణిక్యపురి ప్రాంతంలో జరిగిన రిసెప్షన్ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి.. వధూవరులను ఆశీర్వదించారు.

ఆహారం సంరక్షణపై విద్యార్థులు అవగాహన చేసుకోవాలి

కోవూరు, నవంబం25 ప్రభాతవార్త : ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులు ఆహార సంరక్షణ, ఫుడ్ ప్రాసెసింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి తెలిపారు. కోవూరులోని బెంగుళూరు బేకరి నందు ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఒకేషనల్ కోర్సు చేస్తున్న విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బేకరిలో తయారు చేసే పదార్థాలు , బిస్కెట్లు, బన్నులు, వంటి వంటల తయారీపై ఈ సందర్భంగా ఒకేషనల్ ట్రైనర్ నరేష్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టారు. అంతకుముందు పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుంచి బేకరి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రైతులు వర్షాలు తరువాత నాట్లు వేసుకోవాలి

కలువాయి నవంబర్ 25 ప్రభాతవార్త : ప్రస్తుతం అల్పపీడనం బలపడి మరో రానున్న మూడు రోజులలో 26,27,28 తేదిలలో గాలులతో కూడిన బారి వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు వారినాట్లు వేసే వాళ్ళు ,అదేవిధంగా డ్రమ్ సీడర్‌తోనాట్లు వేసే వారు వర్షాలు అనంతరం నాట్లు వేసుకోవాలని సూచించారు. అదే విధంగా వరి నాట్లు వేసుకునేవారు అధిక నీరు నిలువ ఉండకుండా దారులు తీసుకోవాలని అన్నారు. మెట్ట పైర్లు అయినటువంటి మినుము పెసర, అలసంద,కంది వంటి పైర్లు వేసిన రైతులు అదిక నీరు నిలువ వుండా కుండా లోతట్టు ప్రాంతాలలో విదిగా దారులు తీసుకోవాలని తెలియజేశారు.

బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం

కావలిరూరల్, నవంబర్25 ప్రభాతవార్త : కావలి ఐసిడియస్ ప్రాజెక్ట్‌వారి ఆధ్వర్యంలో సోమవారం కావలిపట్టణంలోని 18వవార్డు జంగాలకాలనినందు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలిమండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య ముఖ్య అతిధిగా పాల్గొని బాల్యవివాహాలపై, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవైద్యాధికారి, ఐసిడియస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, అంగన్‌వాడి సిబ్బంది, కాలనిప్రజలు పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందిపెడుతున్న అధికారులు

దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి



కావలి, నవంబర్25 ప్రభాతవార్త : నిబంధనలపే రుతో అధికారులు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని దళితసంఘర్షణ సమితి జిల్లాఅధ్యక్షుడు యస్.మల్లి తెలిపారు. కావలి ఆర్డీఒ కార్యాలయ ఆవరణంలో దళితసంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కావలి ఆర్డీఒ వంశీకృష్ణకు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కావలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలోమాదిరిగా కాకుండా కొత్తనిబంధనల పేరుతో ప్రజలకు స్టాంపులు అందచేసే సమయంలో అధికారులు హడలెత్తిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అడంగల్, 1-బి నమోదు చేయాలంటే జాయింట్ కలెక్టర్‌వద్దకు వెళ్లి అప్రూవల్ అయితేకాని నమోదుకావడంలేదని తెలిపారు. బోగోలు ఎంపిడిఒ సవాలక్షనిబంధనలుపెడుతున్నారన్నారు. ఇంటిపన్ను కట్టించుకోవాలంటే ఆరునెలల ముందు చెప్పాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బోగోలుమండల దళిత గిరిజనులను అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇదిలాగే కొనసాగితే జిల్లాస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరికలు చేశారు. అడంగల్, 1-బి తీసుకోవాలంటే ఎంతో గగనమౌతుందని తెలిపారు. డబ్బుఉన్నవారికి మాత్రమే పనులు సాఫీగా జరుగుతున్నాయన్నారు. డబ్బులేనివారిని మాత్రం కార్యాలయాలచుట్టూ తిప్పుతున్నారని దుయ్యబట్టారు. అనవసర నిబంధనలు పెట్టి పనులకు వెళ్లనీయకుండా కార్యాలయాలచుట్టూ ప్రజలను తిప్పుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లితోపాటు జరుగుమల్లి విజయరత్నం, చెరుకూరి జనార్ధన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆయకట్టు దారుల ఓటరు జాబితా పై కలెక్టర్ కు ఫిర్యాదు

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త: బోగోలు చెరువు ఆయకట్టు దారులు సోమవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ ను కలిసి చెరువు ఆయకట్టు దారుల ఓటరు జాబితాలో అవతవకలు జరిగాయని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు చెరువు నీటి వినియోగదారుల ఓటర్ జాబితా తప్పుల తడకగా వుంది అని ఈ విషయమై బోగోలు తహసీల్దార్ గారికి తగంలో ఫిర్యాదు చేసి ఉన్నామని కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఏ విధమైన చర్యలు తీసుకున్నారు మాకు సమాచారం అందించలేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు దీనిలో భాగంగా సర్వే నెంబర్ 175ఈ లో కేవలం 40 సెంట్లు మాత్రమే బోగోలు చెరువు ఆయకట్టు లో ఉన్నట్లు నీటి పారుదల శాఖవారు తెలియచేసి ఉండగా రెవెన్యూ వారు సుమారు 7 ఎకరాలకు వివిధ భిన్నలలో ఆయకట్టు దారులు ఓటర్ జాబితాలో చేర్చి వున్నారని అదేవిధంగా సర్వే నెంబర్ 20-1 లో ఆయకట్టు దారులను ఓటర్ జాబితాలో చేర్చలేదని.అలాగే సర్వే నెంబర్ 34,35 లకు సంబంధించి ఆయకట్టు దారులు జాబితాలో లేరని అదే విదంగా పొలం అమ్మేసిన వారిపేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయని వీటికి సంబంధించి పొలం అమ్మేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ రెవెన్యూ వారికి అందజేసి ఉన్నామని కొందరు చనిపోయిన వారు వున్నారని వారి స్థానంలో వారి వారసులకు ఓటు హక్కు కల్పించాలని దానికి సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు అందజేసి ఉన్నామని కానీ ఇంతవరకు రెవెన్యూ వారు ఏమి చర్యలు తీసుకున్నది తెలియచేయకుండా గొప్పత పాటిస్తున్నారని అలాగే నీటిపారుదల శాఖ వారిని అడిగినా ఓటర్ జాబితా ఇవ్వట్లేదని కావున జిల్లా కలెక్టర్ వెంటనే ఈ విషయంలో చొరవచూపి బోగోలు చెరువు ఓటర్ జాబితాలో జరిగిన అవకతవకలు పై చర్యలు తీసుకొని రెండు రోజులు లోపు ఓటర్ జాబితాను పబ్లిష్ చేయాలని అదే విధంగా ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని కోరారు.ఈ విషయం పై బోగోలు తహసీల్దార్ సురేష్ కుమార్ ను వివరణ కోరగా ఓటరు జాబితా పై విచారణ చేయిస్తామని చెప్పారు.కలెక్టర్ ను కలసిన వారిలో మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఉన్నారు.

క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలి

కోవూరు, నవంబం25 ప్రభాతవార్త : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో సోమవారం ఎఫ్ఈసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై వారి వారి పరిధిలో ఉన్న రోగులకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సలహాలు, సూచనలను తప్పక పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఎంపీడీవోను కలిసిన టిడిపి నాయకులు

విడవలూరు, నవంబర్ 25, ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ అధికారిని నగేష్ కుమారి ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వరిణి పంచాయితీ వీరారెడ్డి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తుళ్లూరు మాధవ్, రఘు, తిరుపతిలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కొద్దిసేపు పంచాయతీ అభివృద్ధి అంశాలపై చర్చించి తెలుసుకున్నారు.

బోగోలు మండలము,బిట్రగుంట రైల్వే అభివృద్ధికి సహకరించాలి..అళహరి సుధాకర్

బిట్రగుంట,నవంబర్ 25,ప్రభాతవార్త:

కావలి నియోజకవర్గం,బోగోలు మండలం,బిట్రగుంటలో ఇండియన్ రైల్వేకి సంబంధించిన వందల ఎకరాల భూమిలో జంగిల్ క్లియరెన్స్ కు కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ అళహరి సుధాకర్ గారి ఆధ్వర్యములో జెఎస్పి అండ్ బిజేపి నాయకులతో మరియు రైల్వే డిపార్టెమెంట్ ఎల్ఒడబ్లూ య్ ఆఫీసర్ తో కలిసి ఎమ్మార్వో గారికి జంగిల్ క్లియరెన్స్ కోసం రెవెన్యూ సహకారం అవసరమై రైల్వే డిపార్టెమెంట్ ఎల్ఒడబ్లూ య్ లెటర్ ఇవ్వడము నేను పుట్టిపెరిగిన ఊరు బిట్రగుంట,ఎన్నో వందల ఎకరాల రైల్వే భూమి ఇప్పుడు క్వార్టర్స్ శిథిలాలు,చెట్లు పొదలతో నిండిపోయి ఉన్న కారణముగా అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి అని తెలిసి జంగిల్ క్లియరెన్స్ కోసం అటవీశాఖ అనుమంతులకు గాను రైల్వే డిపార్టెమెంట్ ఎల్ఒ. డబ్లూ య్ ఆఫీసర్ ద్వారా ఎమ్మార్వో కు సర్వే నెంబర్ అప్రూవల్ కు లెటర్ ఇవ్వడము జరిగింది.తదుపరి ఫారెస్ట్ డిపార్టెమెంట్ వారి అనుమతితో త్వరలో రైల్వే వారు జంగల్ క్లియరెన్స్ చేస్తారు,తద్వారా రైల్వేకి సంబంధించిన వందల ఎకరాలు నీట్ గా కనిపించి రాబోయే రోజుల్లో మా అధ్యక్షుల వారు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ద్వారా ఢిల్లీ పెద్దలతో మాట్లాడించి బిట్రగుంటలో రైల్వే పరమైన ఫ్యాక్టరీలు తెచ్చి అనేక మంది యువతకు ఉద్యోగావకాశాలు వచ్చేలా నావంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమములో జనసేన బోగోలు మండల అధ్యక్షుడు వెంకటేష్ తిరుమలశెట్టి,నూకసాని శ్రీనివాస యాదవ్(బిజేపీ పార్టీ బోగోలు మండల అధ్యక్షులు)పసుపులేటి భాస్కర్,గోవిందా రాజులు,విజయ్ కుమార్,రాజన్న బిజేపీ నాయకులు మరియు జనసేన నాయకులు కాలేబు,ఇటి కో ఆర్డినేటర్ బాలు అగస్టిన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీసీఐ లింక్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, నవంబం25 ప్రభాతవార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు పొందేందుకు ప్రజలకు ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంక్ ద్వారా ఖాతాలు తెరిచి వాటిని ఎన్పీసీఐ లింక్ చేసే ప్రక్రియ కోవూరు తపాలా కార్యాలయం నందు జరుగుతుందని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు ఉపయోగించుకోవాలని కోవూరు పోస్టు మాస్టర్ వి. ప్రభాకర్ అన్నారు. స్థానిక పోస్టాఫీసు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్పీసీఐ లింక్ కాని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోస్టాఫీస్ నందు అకౌంట్ ఓపెన్ చేసి ఎన్పీసీఐ లింక్ను చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని కోవూరు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ గత 10 రోజులుగా కార్యాలయంలో జరుగుతుందని, ప్రస్తుతం చేపట్టనున్న ఈ ఖాతాలు ఆధార్ బయోమెట్రిక్ ద్వారా చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

చేజర్ల ఎస్ఐగా తిరుమలరావు

చేజర్ల నవంబర్ 25 ప్రభాతవార్త : చేజర్ల మండలం నూతన ఎస్ఐగా జె .తిరుమలరావు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాద్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ నెల్లూరులో ఏఆర్కి బదలీపై వెళ్లారు. దీంతో చేజర్లకు గూడూరు టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జె తిరుమలరావును సాధరణ బదలీపై ట్రాన్స్ పర్ చేశారు.సోమవారం చేజర్ల ఎస్ఐగా బాద్యతలు స్వీకరించిన తిరుమలరావు మాట్లాడుతు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

అక్రమలను అరికట్టండి

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాత



వార్త : ఊటుకూరు గ్రామంలో గత అరవై సంవత్సరాలనుండి నివసిస్తున్న వితంతు మహిళలు సీతారావమ్మా , సులోచనమ్మల ఇంటి ప్రహరీ గోడ కూలిపొతే తిరిగి నిర్మించుకునేందు సానిక ముస్లింలు అడ్డుపడుతున్నారని జిల్లా కలెక్టర్కు బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఇది స్మశాన స్థలం అని కొందరు ముస్లిం లు వచ్చి అడ్డుకుంటున్నారని సోమవారం బాధితులను వెంట తీసుకోని వచ్చి జిల్లా కలెక్టర్కు బీజేపీ నాయకులు మిడతల రమేష్ కంది కట్ల రాజేశ్వరి ఒక పిర్యాదు చేశారు. ఒకరి ఇంటి వెనుక శవాన్ని పూడ్చడం ఒకరి ఇంటి డ్రైనేజ్ వాటర్ బయటికి రాకుండా పూడ్చివేశారు. 11 ముస్లిం కుటుంబాలకు ఒకటిన్నర ఎకరా స్మశాన స్థలం ఉంది. ఉద్దేశపూర్వకంగా ఈ రెండు ఇళ్ళను ఖాళీ చేయించి ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో బిజెపి నేతలు పేర్కొన్నారు. ఈ విషయం చాలా సునీతమైనదని అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చెశారు. కలెక్టర్ వెంటనే విడవలూరు తహసీల్దార్ కు ఫోన్ చేసి ఇరవై నాలుగు గంటలో హద్దులు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో విడవలూరు మండలం బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ మునిసురేష్, నరాల సుబ్బారెడ్డి, గంట నీలిశెట్టిలక్ష్మణ్ రావ్, నాగేంద్ర సింగ్, రాములు బి ఎస్ రంగరాజన్, నారాయణయాదవ్ కే వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు

ఉలవపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : కావలి

సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ నాగరాజు సోమవారం ఉలవపాడు మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లో ఉన్న స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఓ ఫాం లేని ఎరువులను అమ్ముకుండా నిలిపివేయడం జరిగిందన్నారు. ఎరువుల నిల్వలను విలువలో లెక్కిస్తే రూ. 6,60,080 ఎరువులను అమ్ముకుండా నిలపివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి బి.తిరుమలజ్యోతి పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్సర్క్యూట్ మంటల్లో చిక్కుకుని మహిళ మృతి

కావలి, నవంబర్25 ప్రభాతవార్త : కావలి రూరల్మండలం బట్లదిన్నె గ్రామానికి చెందిన తాటాకుఇంట్లో పడుకునిఉన్న రాళ్లపల్లి నాగమ్మ(75), విద్యుత్ షార్ట్సర్క్యూట్కు గురై చోటుచేసుకున్న మంటల్లో ఆమె చిక్కుకుని మృతిచెందినట్లు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రాజేశ్వరరావు తెలిపారు. ఆదివారం రాత్రి 11గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్లు సిఐ తెలిపారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఛెస్ పోటీల్లో సత్తాచాటిన శ్రీచైతన్య డిగ్రీకళాశాల విద్యార్థిని

కావలి, నవంబర్25 ప్రభాతవార్త : విక్రమసింహపురి యూనివర్సిటీ స్థాయిలో నెల్లూరు డిజెడ్బ్యూ కళాశాలలో నిర్వహించిన అంతర్కళాశాలల బాలికల చెస్ పోటీలలో కావలి శ్రీచైతన్య డిగ్రీకళాశాల విద్యార్థిని యు.రమ్య రన్నర్గా నిలిచింది. సోమవారం కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరక్టర్ పి.జానకిరామ్, అకడమిక్ ప్రిన్సిపాల్ పివి.రావు, నాక్ ప్రిన్సిపాల్ యం.రవికాంత్, ఫిజికల్ డైరక్టర్ కె.తిరుపాల్, ఈ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ మాట్లాడుతూ ఉన్నత విలువలతోకూడిన విద్యతోపాటు క్రీడలపై పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చలంచర్ల గ్రామంలో అక్రమమద్యం విక్రయాలపై దాడులు

కావలి, నవంబర్25 ప్రభాతవార్త : కావలిరూరల్ మండలం చలంచర్ల గ్రామంలో చట్టవిరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తున్న పొట్టపల్లి పుల్లమ్మ ఇంటిపై సోమవారం కావలి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యస్.శ్రీనివాసులు, సిబ్బంది ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆమెవద్దఉన్న 14 బ్రాందీమద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకుని కేసునమోదుచేశారు. ఈ దాడుల్లో పిఅండ్ఈఎస్ఐ యం.దేవిక, స్టేషన్సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్పస్వామి అంబలం పూజ.

కలిగిరి, నవంబర్25, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కలిగిరిలో ఆదివారం రాత్రి శ్రీ హరహరపుత్ర అయ్యప్పస్వామి అంబలం పూజ ఘనంగా జరిగింది.హరిహరపుత్ర అయ్యప్పస్వామి మాలలు దరించిన స్వాములు 41రోజు కఠిన దీక్షలు చేసి శబరిమల కు బయలు దేరే క్రమంలో స్వాములందరూకలసి ఈ అంబలంపూజ నిర్వహించారు.ఘణాలకు అధిపతియైన గణనాదుడు, శ్రీ సుబ్రహ్మణేశ్వరస్వామి, శ్రీ అయ్యప్పస్వామి విగ్రహాలను అంబలాలలో కొలువుదీరించి స్వాములు అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు.రంగురంగుల పూలతో అంబలాలను అలంకరించి, విద్యుత్ దీపాలకాంతులతోస్వామివారికి వెలుగులుజిలుగులునింపి అత్యంత బక్తి పారవశ్యంతో పూజలు బజనలు నిర్వహించారు. అనంతరం పడి వెలిగించేకార్యక్రమానికిగ్రామస్తుల సమక్షంలో పడివెలిగించేకార్యక్రమం చేపట్టారు. ఈ పడి వెలిగించేకార్యక్రమాన్ని బక్తులు అత్యంత బక్తిశ్రద్దలతో కనులారా చూసి పరవశించిపోయారు. అనంతరం స్వాములకు గ్రామస్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మరుసటిరోజు సోమవారం స్వాములు శబరిమలకు బయలు దేరినారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలు

సీతారామపురం నవంబర్ 25 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని చిన్ననాగం పల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.వివరాలలోకి వెళుతు బెడుసుపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి రమణారెడ్డి, బసిరెడ్డి పద్మావతమ్మ దంపతులుకార్తిక చివరి వారం కావడంతో భైరవకోన లోని పరమేశ్వరుడ్ని దర్శించుకొని తిరిగి వస్తుండగా గుర్తు తెలియని కారు వారిని వెనుక వైపునుండి ఢీకొట్టగా రమణారెడ్డికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు హుటాహుటాన 108లో ఉదయగిరి వైద్యశాలకు తరలించారు .

గిరిజనబాలుడి వైద్యంకోసం ఆర్థిక సహాయం

కావలిరూరల్, నవంబర్25 ప్రభాతవార్త : కావలిపట్టణం జనతాపేట నివాసులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు యల్విఆర్ లీలావతి జన్మదినం సందర్భంగా సోమవారం కావలిపట్టణ గిరిజ నకాలనీలో నివాసముంటున్న మాకాని మాల్యాద్రి, కామేశ్వరి దంపతుల కుమారుడు మాకాని శివయ్య అనే తొమ్మిది సంవత్సరాల గిరిజ నబాలుడి వైద్యంకోసం రెండువేల అయిదు వందల రూపాయల ఆర్థికసహాయాన్ని సంయుక్తసేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షుల గంగపట్నం సురేంద్ర ద్వారా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడారు. మాకాని శివయ్య కొన్ని సంవత్సరాలనుండి ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితం కావడం జరిగిందని తెలిపారు. వైద్యం చేయించుకునే స్థోమతలేక ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని సంయుక్తసేవాసంస్థ ద్వారా తెలుసుకున్న లీలావతి ఆమె జన్మదినాన్ని పురస్కరించుకుని వైద్యఖర్చులకు ఆర్థికసహాయం చేయడం సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమెకు ధన్యవాదాలు తెలియచేశారు.

అభయాంజనేయస్వామి వారి సన్నిధిలో కార్తీక వనభోజనాలు

కలువాయి నవంబర్ 25 ప్రభాతవార్త : కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం కల్లూరులోని గంగాధరేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి పంచామృతా భిషేకాలు అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం అభయాంజనేయస్వామి సన్నిధిలో శివ కేశవలకు పంచామృతస్నపన,విశ్వేక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అనంతరం వన సమారాధన కార్యక్రమంతో పాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం,నళిని గంగాధరం,మాదాసు యజ్ఞపవన్,అపర్ణ, వెంకట్ ,శిల్పా దంపతులు ఆద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అభయాంజనేయస్వామి సన్నిధిలో మాలధారణ ధరించిన స్వాములు,చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గోని స్వామి వారికి ని దర్శించుకొని వనబోజనాలు చేశారు.ప్రతి ఏడాది లాగానే మాదాసు దంపతులు ఆద్వర్యంలో కార్తీక మాసంలో చివరి సోమవారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

అతివేగంగా వెళుతున్న ఆటోలోనుంచి కిందపడి మహిళమృతి

కావలి, నవంబర్25 ప్రభాతవార్త : కావలి మున్సిపాలిటిపరిధిలోని మద్దూరుపాడు టిట్కోఇళ్లలో నివసిస్తున్న బుగ్గవరపు సునీత అలియాస్ కామాక్షమ్మ (36) సోమవారం అతివేగంగా వెళుతున్న ఆటోలోనుంచి కిందపడి మృతిచెందింది. మద్దూరుపాడు నుంచి కూలిపనులు నిమిత్తం జలదంకిపైపు వెళుతున్న ఆటోలో ఆమె ప్రయాణిస్తుంది. కావలి పట్టణ ఉదయగిరిరోడ్డు దొంగలగుంటవద్దకు వచ్చేసరికి ఆటోడ్రైవర్ అతివేగంగా వెళుతూ సడన్బ్రేక్ వేయడంతో ఆటోలోఉన్నఆమె రోడ్డుమీద పడిపోయింది. తలకు బలమైన రక్తగాయాలు అవడంతో కావలి ఏరియావైద్యశాలకు ఆమెను తరలించగా ఆక్కడ వైద్యంపొందుతూ మృతిచెందింది. టూటౌన్ పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒకే ప్రదేశంలో, వేర్వేరు సమయాల్లో రైలు ఢీకొని ఇద్దరు మృతి

నెల్లూరు క్రైమ్, నవంబర్ 25 ప్రభాతవార్త : నగరంలోని ఒకే ప్రదేశంలో వేర్వేరు సమయాల్లో రైలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన స్థానిక బృందావనం సమీపంలో రైల్వే ట్రాక్ పై సోమవారం చోటుచేసుకుంది. ఉదయం 6 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని రైలు ఢీకొని 2530 ఏళ్ల మధ్య వయసు కలిగిన యువకుడు మృతి చెందాడు. మృతుడు నలుపు తెలుపు గళ్ళ చొక్కా, నలుపు రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి అత్యంత చేరువలో ఉదయం 10 గంటల ప్రాంతంలో మరో యువకుడు రైలు కింద పడి దుర్మరణం పాలయ్యాడు. మృతునికి సుమారు 30 ఏళ్ల వయసు ఉంటుందని, నలుపు రంగు చొక్కా, బూడిద రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాదాల విషయం తెలుసుకున్న రైల్వే ఎస్సై జి మాలకొండయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

ఉలవపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త :



ఉలవపాడులోని జీపీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎస్సై కే.అంకమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు జరుగుతున్న నేరాలు, ఘోరాలు పట్ల జాగ్రత్తతో కూడిన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు డ్రగ్స్ అలవాటు చేసుకుని భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణి చేసిన టివియస్ మెమోరియల్ ట్రస్ట్

కావలిరూరల్, నవంబర్25 ప్రభాతవార్త : కావలిపట్టణ పరిసరప్రాంతమైన కావేరిగుంటవద్ద నిరుపేద అభాగ్యుడైన మాకాని మాల్యాద్రి కుమారుడు అయినటువంటి శివయ్య కామేశ్వరి దంపతులకు సోమవారం టివియస్ మెమోరియల్ చారిటబుల్ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసం సరు కులు పంపిణి చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ట్రస్ట్చైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. మాతండ్రిగారిపేరుమీద ట్రస్ట్పెట్టి ఇటువంటి నిరుపేదలైన అభాగ్యులకు సహాయంచేయడం అనేది చాలా సంతోషంగా భావిస్తున్నాని తెలియచేశారు. ఈ అభాగ్యుడు దాదాపు ఆరు సంవత్సరాలనుండి శరీరఅవయవాలు కదిలించలేని నిస్సహాయ పరిస్థితిలో ఉండడం అనేది మనసు చలించేవిషయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరి గాదిరెడ్డి హరనాథ్ మరియు పుల్లా శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యల పరిష్కారానికి వినతి

ఇందుకూరుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త : మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ఎస్సై శ్రీ నివాసులురెడ్డిని సోమవారం తహశీల్దార్, ఎంపీడీఓలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకూరుపేట మండలం కొమరిక లోని రోడ్డు సమస్య, దేవిస్పేటలోని కాలువ సమస్య, కొత్తూరులో గోకులం సమస్యలను వివరించారు. అదే విధంగా ఎస్సై శ్రీనివాసులురెడ్డిని కలిసి గొడవ సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం రఘురామ్రెడ్డి, అతిపాటి శరత్, నాటకరాని వెంకటేశ్వర్లు, నెల్లూరు శ్రీనివాసులు, కేతిరెడ్డి అవినాష్రెడ్డి, లేబూరు సతీష్రెడ్డి, నేట్రంబాక శివప్రసాద్, సీహెచ్ భాస్కర్, నెల్లూరు వెంకట శేషయ్య, ముసలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు పంట నియంత్రణ,నాణ్యమైన పండించుట పై అవగాహన

మద్రిపాడు,నవంబర్ 25,ప్రభాతవార్త : పొగాకు పంట నియంత్రణ,మరియు నాణ్యమైన పొగాకు పండించుట ఆవశ్యకత పై గండ్లవీడు గ్రామంలో పొగాకు బోర్డు ఆధ్వర్యలంలో రైతు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమములో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పొగాకు ధరలు ఆశించిన దానికన్నా ఎక్కువగా ఉండడం వలన ఈ సంవత్సరం కూడా అదేవిధంగా ఉంటాయనే ఆశతో పొగాకు రైతులు చాలా అధికంగా పొగాకు సాగు చేస్తున్నారనీ,ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం ప్రపంచ దేశాలలో పొగాకు అనుకున్న దాని కన్నా చాలా ఎక్కువ అయ్యే అవకాశం ఉందని దీని వలన డిమాండ్ తగ్గి నష్టాలు వచ్చే అవకాశం ఉందని,కావున పొగాకు వీలైనంత తగ్గించుకొని పొగాకు బోర్డు అనుమతించిన మేరకే నాణ్యమైన పొగాకు పండించడం చాలాఅవసరం అని తెలియజేశారు.గత సంవత్సరం పండించినట్లు నాణ్యత లేని పొగాకు పండిస్తే నష్టాలు చూసే అవకాశం ఉందన్నారు.నాణ్యమైన పొగాకు పండించడానికి తగిన మెలుకువలను పాటించాలన్నారు.పచ్చిరొట్ట పైర్లు లేదా పశువుల ఎరువులువాడటం,నాణ్యమైన పొగాకు నారు ఎన్నుకొవడం,నాట్లు డిసెంబర్ నెల లోపలే వేయటం,నత్రజని కి సంబందించిన ఎరువులు,అమ్మోనియం సల్ఫేట్ ఎక్కువ వేయకుండా అవసరమైన మోతాదులో మాత్రమో చేయటం,వాడకూడని ఎరువులు అనగా యూరియి వంటివి వాడకూడదని,పోటాష్ కి సంబందించిన ఎరువులు అనగా సల్ఫేట్ ఆఫ్ ఫొటాష్ వాడటం,నీటి తడులు అవసరం మేరకే ఇవ్వటం,బారన్లలో 1000 కర్రలు వరకు మాత్రమే పెట్టడం,పొగాకు మండేలు చిన్నవిగా వేసుకోవటం తగిన సమయాలలో అంతర సేద్యం చేసుకుంటూ ఉండటం,పురుగు మందులు అవసరం మేరకే వాడటం చేయటం వలన నాణ్యమైన పొగాకు ను పండించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఐటిసి మేనేజర్ వెంకటేష్,ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ్ జగన్నాధ్,సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు సహాయం చేయండి

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త : 2004 నుండి 2019 సంవత్సరం వరకు నిర్మాణం చేసిన గిరిజనుల ఇండ్లకు తలుపులు కిటికీలు పూత పనులు చేయకుండా వదిలి వేయడం జరిగింది. బెస్మెంట్ కట్టి వదిలివేసిన ఇండ్లు బిస్మెంట్ కట్టి గోడలు నిర్మించి స్లాబ్ వేయకుండా వదిలి వేసిన ఇండ్లు జిల్లాలో ప్రతి గిరిజన కాలనీలో వున్నాయని అసంపూర్తిగా వదిలి వేసిన ఇండ్లు నిర్మాణం చేయించి గిరిజనులకు సహాయం చేయండి అని బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పీడీ హౌసింగ్, జడ్పీ సీఈఓలకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చచ్చలా ప్రసాద్, శరవణ తదితరులు పాల్గున్నారు.

పీర్ల మాన్యం భూములు ముస్లీం సోదరుల హక్కు

వింజమూరు,నవంబర్ 25,ప్రభాతవార్త : వింజమూరు మండలంలో పీర్ల మాన్యం భూములు ముస్లీంల హక్కు అని ముస్లీం సోదరులు పేర్కొన్నారు.సోమవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని పీర్ల మాన్యం భూములను రెవిన్యూ అధికారులు కాపాడాలని తహశీల్దార్ కార్యలయం ఏదుట ముస్లీం సోదరులు నిరసన తెలియజేశారు.వింజమూరు పరిధిలోని పీర్ల మాన్యం ను కొంత మంది వ్యక్తులు అమ్ముకానికి ప్రయత్నాలు చేస్తున్నారని ,అలాంటి వారి నుండి పీర్ల మాన్యం భూములను కాపాడాలని తహశీల్దార్ హమిద్ కు ముస్లీం సోదరులు విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 122 లో 11.88 సెంట్లు ,సర్వే నెంబర్ 118 లో 4.17 సెంట్లు ,సర్వే నెంబర్ 119 లో 3.84 సెంట్లు భూమిని కొంత మంది ఆక్రమించి ఆ భూములను అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు చేసిన వారిపై ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.పీర్ల మాన్యం భూముల్లో ఏవరు క్రయ విక్రయాలు చేయకూడదని,అలా చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమములో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ భాస్కర్రెడ్డి ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

దారి దోపిడీ కేసులో నిందితుల అరెస్టు

నెల్లూరు క్రైమ్, నవంబర్ 25, ప్రభాతవార్త : దారి వెంబడి నడిచి వెళుతున్న వ్యక్తిని అడ్డగించి, అతనిపై దాడి చేసి బంగారు వస్తువులను దోచుకెళ్లిన నలుగురు నిందితులను సోమవారం చిన్న బజార్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఈనెల 21వ తేదీ సాయంత్రం గూడూరుకి చెందిన శ్రీనివాస తేజ స్థానిక మూలపేటలోని వేళాంగిణి స్కూలు సమీపంలో ఉన్న తన బంధువుల ఇంటికి వెళుతుండగా పాత చెక్ పోస్ట్ ప్రాంతానికి చెందిన షేక్ అబ్దుల్ అజీజ్, జాకీర్ హుస్సేన్ నగర్కు చెందిన షేక్ బబ్లు, తడికల బజారుకు చెందిన మద్దాల సుదర్శనం, సంగం మండలం కోలగట్ల కలిచేటి పెంచల రూపేష్ లు అడ్డగించి అతనిపై దాడికి దిగారు. శ్రీనివాస తేజ వద్ద ఉన్న బంగారు చైను, బ్రాస్లెట్ లాక్కొని వెళ్ళిపోయారు. ఈ సంఘటనపై అదే రోజు బాధితుడు చిన్న బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే దర్యాప్తు చేపట్టిన చిన్న బజార్ సీఐ చిట్టెం కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. తప్పించుకు తిరుగుతున్న నిందితులను సోమవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి రూ. 2.50 లక్షల విలువైన బంగారు వస్తువులతోపాటు నేరానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. త్వరితగతిన కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుళ్లు సురేష్, నజ్ముల్ హుస్సేన్, కానిస్టేబుళ్లు శ్యామ్, సుబ్బారావు, రియాజ్లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

బాల్య వివాహాలు అనర్థదాయకం



వింజమూరు,నవంబర్ 25,ప్రభాతవార్త : బాల్య వివాహాలు చట్ట రిత్య నేరమని బాల్య వివాహాల వల్ల అనార్థాలు అధికం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ షకీలా పేర్కొన్నారు.సోమవారం మండలంలోని చాకలికొండ గ్రామంలోని ఆర్కెహెచ్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు అనర్థదాయకం అంశం పై సూపర్ వైజర్ షకీలా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మజా కుమారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహ

వార్తకు స్పందన

విడవలూరు, నవంబర్ 25, ప్రభాతవార్తమండల కేంద్రం తాసిల్దార్ కార్యా లయం ఆవరణంలో "పిచ్చి మొక్కలతో సర్వే నెట్వర్క్ " (ప్రభాతవార్త)లో కథనం ప్రచురించడంతో సర్వేయర్ స్పందించి సోమవారం అల్లుకుపోయిన పిచ్చి మొక్క లను సర్వే నెట్వర్క్ పరిధిలో తొలగించారు. తాసిల్దార్ కార్యాలయంకు వచ్చే ప్రజలు వార్తా పత్రికను అభినందించారు.

పూర్వ విద్యార్థుల సమవేశాన్ని జయప్రదం చేయండి

కందుకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త హాస్టల్ పూర్వ విద్యార్థుల సమావేశం సో మవారం కందుకూరులో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించి న టువంటి హాస్టల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గౌడపేరు కోటిలింగం మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఈనెల 28వ తేదీ సాయంత్రం 4గంటలకు పీడీఎస్యు, బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలలో పని చేసిన పూర్వ విద్యార్థుల సమావేశం స్వర్ణ ప్యాలెస్ నందు ఏర్పాటు చేయడ మైంది. ఈ సమావేశానికి కందుకూరు, కావలి ప్రాంత ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కావాల్సిందిగా కోరారు. ప్రధాన కార్యదర్శి కల్లగుంట మో హన్రావు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా కందుకూరులో జరిగిన విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించుకొను నిమిత్తం ఒక ప్రివేరటరీ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని కనుక ముఖ్య నాయకులందరూ హాజరు కావాల్సిం దిగా కోరారు. ఈస మావేశంలో పూర్వ విద్యార్థులు బండి గోవిందయ్య, షేక్ అబ్దుల్లా, కావలి సుబ్బారావు, గుమ్మ శ్రీనివాసరావు, తుమ్మ హరిబాబు తది తరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జానకిరామ్



కందుకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగే శ్వరరావును డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎంవీ జానకిరామ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 7వ తేదీన మెగా పేరెంట్స్ డే గురించి ఎమ్మెల్యేకు వివరించారు. విద్యాశాఖ మెగా పేరెంట్స్ డే జరుపుటకు మండలానికి 1 ఉన్నత పాఠశాల చొప్పున 5 మండలాలలో గుర్తించడం జరిగిందని చెప్పారు.

ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో పెట్రోల్ బంకు నిర్మాణం ఆపాలి

- సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతిపత్రం అందజేత

కందుకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ తిరుమతి శ్రీ పూజను కలిసి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్రోల్ బంకు నిర్మాణం ఆపాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆవరణలో పది ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని, ఈ స్థలంలోనే పెట్రోల్ బంకు పెట్టు కుని వ్యాపారం చేసుకుని అనుమతులు రెవెన్యూ వారు ఇవ్వడం ఎంతో బాధా కరమన్నారు. ఇప్పటికే పట్టణంలో అడుగడుగునా పెట్రోల్ బంకులు ఉన్నాయ ని, పైగా ఎమ్మార్వో కార్యాలయానికి ఎదురుగానే ఓ ప్రైవేటు వ్యక్తికి పెరటోల్ బంకు కూడా ఉందన్నారు. ప్రభుత్వ విశాలమైన కార్యాలయ ప్రాంగణంలో రెవె న్యూ వారు ప్రైవేటు వ్యక్తులకు పెట్రోల్ బంకు అనుమతులు ఇవ్వడం సరైనది కాదన్నారు. దీనిపై వారు తీవ్రంగా నిరసన తెలియజేస్తూ ఇప్పటికైనా ఇలాంటి అనుమతులను రద్దు చేసి ప్రభుత్వ రెవెన్యూ స్థలాలను, ప్రజా ఆస్తులను, ఆవర ణలో ఉన్న వృక్ష సంపదను కాపాడుకునే బాధ్యత పట్టణ ప్రజలందరిదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు పాలేటి కోటేశ్వ ంరావు, ముప్పవరపు కిషోర్, బి.వెంకటేశ్వర్లు, సురేష్, రఫీ, తోకల వెంకట ేశ్వర్లు, చింతరబోయిన నరేష్, అయ్యన్న, నంబూరి సుధాకర్, అల్లం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

సైదాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త గత ప్రభుత్వంలో సైదాపురం మండ లంలో ఎటువంటి అనుమలు లేకుండా అక్రమ మైనింగ్కు పాల్పడ్డ వారిపై ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంటా శ్రీనివాసు లురెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన సైదాపురంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అక్రమ మైనింగ్కు వ్యతిరేకంగా సోమవారం ఆయన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పంటా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సైదాపురం మండలంలో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ నిర్వహించడం జరిగిందని, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహించి కోట్లు దోచుకున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పోలా చంద్రశేఖర్, కృష్ణమోహన్, మురారి కృష్ణయ్య, సుబ్బరామరాజు, బ్రహ్మయ్య, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలలితా రుద్రహోమంలో పాల్గొన్న ఆర్టిసి చైర్మన్ సన్నపురెడ్డి

సంగం నవంబర్ 25 ప్రభాతవార్త సంగం తిరమనకొండపైన శ్రీరాజరాజేశ్వరీ దేవి ,కాశీవిశ్వేశ్వరస్వామి జ్ఞానపీఠంలో లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న శ్రీలలితా రుద్రమహాయజ్ఞంలో ఆర్టిసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్రెడ్డి దంపతులు పాల్గొన్నారు. యజ్ఞం అనంతరం పీఠాధిపతులు రాజరాజేశ్వరానందస్వామి ఆశీ స్సులు అందజేశారు. కార్తీక మాసం 4వ సోమవారం సందర్భంగా సంగం ఆర్య వైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ,రుద్రయజ్ఞం, సుమంగళి పూ జ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాదిపతులు మాట్లాడుతు కుటుంబ సమస్యలు స్నేహితులు, బంధువులకు చెప్పుకోవడం కోవడం కంటే భగవంతుడ్ని తలుచుకుంటు ఆయన నామ జపం చేయడం, ధ్యా నం చేయడం వలన,ప్రాణాయామం చేయడం,ధాన్యం చేయడం వలన ఆరోగ్యం బాగుంటుంది. సమస్యలు పరిష్కారం అవుతాయని స్వామి వివరించారు. బిజెపి జాతీయ నాయకులు సన్నపరెడ్డి సురేష్రెడ్డి మాట్లాడుతు భారతదేశ సంస్కృ తి,సాంప్రదాయలాలో ఆధ్యాత్మికవైభవం ప్రపంచదేశాలకు ఆదర్శమని అన్నారు. ప్రపంచంలో భారతదేశం జగద్గురు పీఠం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య నేతలు గునుపూడి గిరిబాబు, వేమా మల్లికార్జునరావు, గుప్తా,రామారావు, శ్రీరామ్, మల్లికార్జున సహాయసహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. మహిళా మూర్తులకు సుహాసిని పూజ అతిథులకు షాలువాలతో ఘనంగా సత్కరించారు.

శివపూజ రుద్రాభిషేకం పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కావలి, నవంబర్25 ప్రభాతవార్త కావలి పట్టణం 2వవార్డుకు చెందిన టిడిపి నేత రాజాసుబ్బారావు నివాసంలో సోమవారం జరిగిన శివపూజ, రుద్రాభిషేకం కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని పూజలు చేశారు. స్వామికి హారతులిచ్చారు. వేదపండితులు ఎమ్మెల్యేను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శివపూజ, రుద్రాభిషేకం వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈశ్వరుడి కృపాకటాక్షాలు కావలి నియోజకవర్గ ప్రజలపై ఉండా లని ఎమ్మెల్యే దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్బాబు, లీగల్సెల్ కావలి నియోజకవర్గ కన్వీ ర్ గుంటుపల్లి రాజ్కుమార్చౌదరి, కావలి ఏరియావైద్యశాల అభివృద్ధి కమిటీ డైరక్టర్ చవల రామకృష్ణ, మాజీ ఏఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, గాదంశెట్టి వేణు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలనీలో మద్యం షాపు వద్దంటూ కలెక్టర్కు వినతి

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త తమ కాలనీలో మద్యం షాపు ఏర్పాటు చేయడం వద్దంటూ మండల పరిధిలోని కలిచేడు గ్రామానికి చెందిన మహిళలు సోమవారం నెల్లూరులోని ప్రజావిజ్ఞాప్తుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలి చేడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఇళ్లమధ్యలో మద్యం దుకా ణం ఏర్పాటు చేస్తున్నారని, ఈ ఏర్పాటు వల్ల గ్రామస్తులు, మహిళలు, విద్యా ర్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. చెరువు కట్ట కింద, బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద కంటైనర్ ఏర్పాటు చేస్తున్నారని, భవిష్యత్తులో చెరువు కట్ట మరమ్మత్తులకుగురైనప్పుడు చెరువుకు గండ్లు ఏర్పడి నీరంతా హరిజన వాడలోకి చేరి ఇళ్లు మునిగే ప్రమాదం ఉందని వారు తెలి పారు. మద్యం షాపు వద్దంటూ ప్రజలు నిరసన చేస్తున్న సమయంలో న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన జర్నలిస్టుపై కూడా మద్యం సిండికేట్ వ్యాపారస్తులు దురుసుగా ప్రవర్తించి బెదిరింపులకు పాల్పడ్డారని వారుతెలిపారు.కావున అధికా రులు పరిశీలించి మద్యం దుకాణాన్ని ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామానికి దూరంగా వేరొక ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విన తిపత్రాన్ని కలెక్టర్కు అందించారు. వారికి మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పలుగోటి పెంచలమ్మ, గ్రామ సర్పంచ్ సురేష్బాబు మద్దతు తెలిపారు.

హైకోర్టు ఉత్తర్వులు అమలు పరచండి

నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో వెలుగు వి ఓఏలు విధుల్లో కొనసాగించాలి అని కలువాయి, గుడ్లూరు, పొదలకూరు ,వెంక టాచలం వి ఓ ఏ లు ఏపీ వెలుగు వి ఓ ఏ (యానిమేటర్స్) ఉద్యోగ సంఘం సి ఐ టి యు జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ తో కలసి ప్రజా సమస్య పరి ష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వి ఓ ఏ ల హైకోర్టు ఉత్తర్వులు అందించారు. ఈ విషయం పై అక్కడే ఉన్న డి ఆర్ డి ఏ పిడి నాగ రాజ కుమారి నీ కలెక్టర్ ఓ.ఆనంద్ హైకోర్టు ఉత్తర్వులు అమలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. కలువాయి మండలం దాచురు నందు గతంలో టెర్మినేషన్ అయ్యిన వి ఓ ఏ పేరు అనధికారంగా ఎక్కించడం ఏమిటని ప్రశ్నించారు. 15 రోజుల్లో తీర్మానాలను చూపాలని హై కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని లేని పక్షంలో కలువాయి ఎ పి ఎం ను సస్పెండ్ చేస్తామని కలెక్టర్ అన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు సాయం అందిస్తున్న టైటస్ కుమార్

నెల్లూరు రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త అబిడింగ్ ఆశ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న 200 చిన్నారులకు పౌష్టిక ఆ హారం అందించారు. క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ కౌన్సెలర్ కన్యాకుమారి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అబిడింగ్ హోప్ ట్రస్ట్ ఫౌండర్ మా ట్లాడుతూ ప్రభుత్వ వైద్యం అందిస్తున్న వారికి పౌష్టిక ఆహారం అబిడింగ్ హోప్ ట్రస్ట్ గడచిన 3 సంవత్సరాలుగా అందిస్తుందని వారు పౌష్టికాహారంతోనే ఎన్నో రోజులు జీవించొచ్చని వారిని కాపాడమే మా ధ్యేయమని తెలిపారు. వారు అందరి పిల్లలాగే స్కూల్స్కి చక్కగా వెలుతున్నారని చెప్పారు. అందరి పిల్లలాగే మీరు ఆరోగ్యంగా ఉండటమే మాకు ఎంతో ఆనందం కలిగిస్తుందని తెలిపారు.

భ్రూణహత్యలను నివారించాలి : కావలి ఆర్డీఓ

కావలి, నవంబర్25 ప్రభాతవార్త సమాజంలో భ్రూణహత్యలను నివారించి ఆడ,మగ శిశువులమధ్య వివక్షతను విడనాడాలని కావలి ఆర్డీఓ వంశీకృష్ణ తెలి పారు. కావలి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో లింగనిర్ధారణ నిషేధచట్టం కా వలి డివిజన్ సలహాకమిటి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఆర్డీఓ వంశీకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. "బేటీ బచావో బేటీ పడావో" ఆడపిల్లలను చదివిద్దాం, రక్షిద్దాం అంటూ ప్రతిఒక్కరూ నిరంతరం ప్రజలను చైతన్యపరచి ఈ చట్టాన్ని పటిష్టంగా అమలుపరచడానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డివ్యూడి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బ్రిజిత, కావలి డివిజన్ లింగనిర్ధారణ నిషేధచట్టం సలహాకమిటి సభ్యుడు యం. మాల కొండారెడ్డి, కావలి సిడిపిఓ సౌజన్య, ఉదయగిరి సిడిపిఓ పద్మజారాజు, అర్బన్ హెల్త్సెంటర్ ద్వారకనాథ్చౌదరి, టూటౌన్ ఎస్ఐ కలీంఅహ్మద్, వైద్య ఉద్యోగులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీకళాశాలలు ఏర్పాటుచేయాలి

కావలి, నవంబర్25 ప్రభాతవార్త కావలిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీకళా శాలలు ఏర్పాటుచేయాలని కావలి విద్యారంగహక్కుల సాధనకమిటి నేతలు కో రారు. సోమవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని కలిసి విన తి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఈ కమిటికన్వీనర్ యల్.శ్యామల, విశ్రాం త ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, కె.సుబ్బారావు, వింతా కృష్ణారెడ్డి, మైనార్టినేత షేక్.మస్తాన్, ఉపాధ్యాయనాయకులు గురునాధ్శర్మ, యస్యమ్సి ఛైర్మన్లు వెంకటేశ్వర్లు, జె.వెంకటయ్య, మల్లికార్జున, శేషయ్య, కార్మికనాయకులు యల్.లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. గత 6నెలలుగా కావలి పట్ట ణంలోని హైస్కూల్స్, రూరల్హైస్కూల్స్లలో ఈ కమిటి ఆధ్వర్యంలో 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవశ్యకతను వివరించి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. కావలిపట్టణంలోని ప్రజల కుకూడా విస్తృతంగా కరపత్రాల పంపిణి ద్వారా అవగాహన కల్పించామన్నారు. జిల్లాకలెక్టర్, ఇంటర్మీడియట్బోర్డు జిల్లా అధికారులైన ఆర్ఐఓ, డిఈఓలకు అ ర్జీలను రిజిస్టర్ద్వారా పంపడం జరిగిందన్నారు. అధికారులనుకూడా కలిశామ న్నారు. కావలిపట్టణంలో దాదాపు లక్షాయాభైవేలమంది జనాభా కలిగిన గ్రేడ్-1 మున్సిపాలిటి అని తెలిపారు. కావలిపట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీకళా శాలలు లేనందున పేద,మధ్యతరగతివర్గాల విద్యార్థులు పదోతరగతి పూర్తి చేసుకుని పైచదువులకు వెళ్లలేక తల్లడిల్లిపోతున్నారన్నారు. ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్, డిగ్రీలయ్యే ఖర్చు పేద,మధ్యతరగతి విద్యార్థులు భరించలేని పరిస్థితి అన్నారు. కొద్దిమంది ఆస్తులను తాకట్టుపెట్టుకుని, అమ్ముకుని కార్పొరేట్ కళాశాలల్లో చదివించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 2023-2024 విద్యా సంవత్సరంలో కావలిటౌన్, రూరల్ కలిపి 2059మంది విద్యార్థులు పదోతర గతిపరీక్షలు వ్రాశారన్నారు. 2024-2025 విద్యాసంవత్సరానికి ఇంతకంటే ఎక్కువమంది పదోతరగతిపరీక్షలు వ్రాయబోతున్నారన్నారు. అందుచేత పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన విద్యను ప్రభుత్వమే అందించాల న్నారు. కావలిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీకళాశాలలను ఏర్పాటుచేయాలని, కా వలి విద్యారంగ హక్కులసాధన కమిటీద్వారా కోరుతున్నామన్నారు. స్పందించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్కు ఈ వినతిపత్రాన్ని అందచేస్తానని హామీఇచ్చారు.

జిల్లాలో ఏడు కంట్రోల్ రూములు సిబ్బందికి సెలవులు రద్దు

నిర్దేశించిన హెడ్ క్వార్టర్లోనే ఉద్యోగి ఉండాలి

నెల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం తుఫాన్ హెచ్చరికలతో జిల్లాలోని ఏడు డివిజ న్లో ఏడు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయ డంతో పాటు విద్యుత్ భవన్లో కూడా కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ జిల్లా సూ పరింటెండెంట్ ఇంజనీరు వి.విజయన్ తెలి పారు. సోమవారం నగరంలోని విద్యుత్ భవ న్లో తుఫాన్ హెచ్చరికల నేపధ్యంలో వి.విజ యన్ జిల్లాలోని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, డి ప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్తో టెలికాన్ఫెరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళఖాతంలో అల్పపీ డనం తీవ్ర వాయుగుండంగా మారి తుఫాన్గా మారే అవకాశాలు ఉన్నాయని, వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో జిల్లాలోని విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరిని నిర్దేశించిన హెడ్ క్వార్టర్లోనే ఉండాలని ఆదేశించారు. సిబ్బందికి సెల వులను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలం దరూ విద్యుత్ విషయాలలో జాగ్రత్తలు పాటించాలని తడి చెత్తో విద్యుత్ పరిక రాలను తాక వద్దని ఎక్కడైనా పోల్స్ పడినా, విద్యుత్ లైన్స్ తెగిపడినను మీ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేయాలని, రైతులు ఎవరు తడిచెత్తో మోటారు స్టార్టర్ ఆన్ చేయవద్దన్నారు. తడిచేత్తో ఇంటిలో ఉన్న స్విచ్ బోర్డులను కూడా ముట్టుకోవద్దన్నారు. ఈ కంట్రోల్ రూమ్స్ 24 గంటలు పని చేస్తాయని, ప్రతి ఒక్క కంట్రోల్ రూమ్లో జూనియర్ ఇంజనీర్ ఉంటారన్నారు. వర్షాలు తగ్గే వరకు ప్రతి ఒక్క సబ్ స్టేషన్లో ఇద్దరిని మాత్రమే ఉంచి మిగిలిన ఇద్దరిని అత్యవసర సేవలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సెల్ఫోన్ ఛార్జింగ్ , బ్యాకప్ ఉంచుకోవాలని కమ్యూనికేషన్ అనేది అన్నింటికి ముఖ్యంఅని తెలిపారు.రోప్స్, డ్రిల్లింగ్మిషన్లను అందుబాటులో ఉంచుకోవా లని తెలిపారు. మ్యాన్ పవర్ ఎక్కువగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు.

టూరిజం అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

- లోక్సభలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి

నెల్లూరు రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త దేశం లోని ఐల్యాండ్స్, తీరప్రాంతాలకు మాత్రమే పరిమి తం కాకుండా క్రూయిజ్ టూరిజాన్ని ఇతర ప్రాం తాలకు విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి కోరా రు. సోమవారం నుంచి ప్రారంభం అయిన పార్ల మెంట్ సమావేశాల సందర్భంగా ఆయన పలు ప్రశ్నలను కేంద్రం ముందుంచారు. అందులో భా గంగా క్రూయిజ్ టూరిజంపై ప్రశ్నలు వేశారు. క్రూయిజ్ టూరిజంలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దీని ప్రమోషన్ కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు,కార్యక్రమాలను వివరించాలని కోరా రు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. అలాగే క్రూయిజ్ టూ రిజం అభివృద్ధిలో భాగంగా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు,కార్యక్రమాల వివరాలు, 202425 బడ్జెట్లో క్రూయిజ్ టూరిజంకు సంబంధించి ప్రభుత్వం సరళమైన పన్ను విధానాన్ని ఏర్పాటు చేసిందా అని ప్రశ్నించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. క్రూయిజ్ టూరిజంతో సహా పర్యాటక ప్రాంతాలు, ఉత్పత్తుల అభివృద్ధి, ప్రచారం ప్రధా నంగా సంబంధిత రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల బాధ్యత అని అన్నారు. దానితో పాటు పర్యాటక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా, వెబ్పోర్టల్తో సహా వివిధ మాధ్యమాల ద్వారా పర్యాటకాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుంద న్నారు. దేశంలో క్రూయిస్ టూరిజం అభివృద్ధికి వీలు కల్పించే పర్యావరణ వ్య వస్థను రూపొందించడానికి, సమన్వయం కోసం అన్ని ప్రధాన ఓడరేవుల ప్రతి నిధులు, వాటాదారులతో పర్యాటక మంత్రిత్వ శాఖ, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా క్రూయిస్ టూరిజంపై టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసిందన్నా రు. పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ఏజెన్సీలకు సహా యం పథకం కింద క్రూయిజ్ టూరిజం, నదుల వెంబడి పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు పర్యాటక మంత్రిత్వ శాఖ సహాయాన్ని అంది స్తుందన్నారు. అదనంగా, పర్యాటక మంత్రిత్వ శాఖ స్వదేశ్ దర్శన్ పథకం కింద కోస్టల్ సర్క్యూట్ను పదిహేను మేజర్ సర్క్యూట్లలో ఒకటిగాగుర్తించిం దన్నారు. క్రూయిజ్ భారత్ మిషన్ 2024 సెప్టెంబర్లో పారంభించ బడిందన్నా రు. అలాగే పర్యాటక మంత్రిత్వశాఖ పరిధిలో డిమాండ్ ఆధారిత శిక్షణాకోర్సులను నిర్వ హిస్తున్నామన్నారు. కేంద్ర బడ్జెట్ 2024 - 25 లో దేశీయ క్రూయిజ్ షిప్ కార్య కలాపాల కోసం ప్రత్యేక పన్నుల విధానాన్ని ఏర్పాటుచేసే యోచనలోఉన్నా మన్నారు.దేశంలో అలాంటి నౌకలను నిర్వహించే సంబంధిత కంపెనీ నుండి స్వీ కరించబడిన క్రూయిజ్షిప్ల యాజమాన్యాలకు మినహాయింపుఉం టుందన్నారు.

భాధ్యతలు స్వీకరించిన ఏఆర్ డిఎస్పి

నెల్లూరు క్రైమ్, నవంబర్ 25, ప్రభాతవార్త: డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వు విభా గానికి డి.ఎస్.పిగా యస్. చంద్ర మోహన్ రావు సోమవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా య స్.పి. జి. కృష్ణకాంత్ని కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. చంద్ర మోహన్ 1991 బ్యాచ్లో ఆర్ఎస్ఐగా ఎం పికై ,గతంలో వివిధ హోదాల్లో నెల్లూరు, విశాఖపట్నం, ఒంగోలులో పని చేశారు. గతంలో నెల్లూరు హోమ్ గార్డు డీఎస్పీగా పనిచేసి ఉన్నారు. సాధారణ బదిలీ లలో భాగంగా ప్రస్తుతం బాపట్ల నుండి ఏఆర్ డిఎస్పిగా తిరిగి నెల్లూరుకు బదిలీ పై వచ్చారు.

ఖేలో ఇండియా పథకం కింద ఏపీ లో ఉన్న క్రీడా సదుపాయాలు ఏంటి

నెల్లూరు రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన క్రీడా సదుపాయాలు తెలియజే యాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రిని కోరారు. పార్లమెంట్ సమా వేశాల సందర్భంగా ఆయన ఖేలో ఇండియా పథ కంపై పలు ప్రశ్నలు వేశారు. ఆంధ్రప్రదేశ్లో, ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం జిల్లా లో ఖేలో ఇండియా పథకం కింద ప్రస్తుతం ఉన్న, నిర్మాణంలో ఉన్న, ప్ర తిపాదిత మొత్తం క్రీడా మౌలిక సదుపాయాలు, కేంద్రాలు, స్టేడియంల సంఖ్యకు సంబంధించిన వివరాలు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖేలో ఇండియా పథకం కింద గత ఐదు సంవత్సరాలుగా జిల్లాల వారీగా, ప్రత్యేకించి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు కేటాయించిన, వినియోగించిన మొత్తం నిధులు, అలాగే ప్రతిపాదనలు, వాటి ప్రస్తుత స్థితి తెలియజేయాలని కోరారు. దేశంలో ఖేలో ఇండియా కింద ఏర్పాటైన వసతుల వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలు వివరించాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. క్రీడలు రాష్ట్ర పరిధి అయినందున, క్రీడా కేంద్రాలు, స్టేడియంలు,కాంప్లెక్స్ నిర్మాణంతో సహా క్రీడల అభివృద్ధి బాధ్యత ప్రధానంగా రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. కేంద